తూర్పున ఆకాశం కడుపు చించుకుంటోంది. తల్లి కడుపు లోంచి పుడమి తల్లి మీదికి వస్తున్న పసిగుడ్డులా... ఎర్రటి నెత్తుర్లో ముంచి తీసినట్టున్న బాలభానుడు ఆ పల్లెమీదికి, తన తుహిణ కిరణాలను అపుడపుడే విసురుతున్నాడు.

పచ్చు మేడ పైభాగాన ఓ చిన్న గది. ఆ గదిలో తదేకంగా ఆలోచిస్తున్న భార్గవ! కిరణుడి కాంతి కిరణాలు కిటికీగుండా మొహంమీదికి సోకగానే భార్గవ, చేతిలోని పెన్నును టేబుల్‌మీదుంచి, బద్ధకంగా ఆవులిస్తూ, కళ్ళు నులుముకున్నాడు ఇంకా వెలుగు నివ్వాలని విఫలయత్నం చేస్తున్న టేబుల్ లాంప్‌ను 'ఆఫ్' చేసి, రూము బయటకు వచ్చి పిట్టగోడ పైనుండి తన దృష్టిని ఊరిమీదికి సారించాడు.

ప్రభాకరునితో బాటే నిద్ర లేచిన పల్లెను ఆ మేడపై నుండి చూస్తుంటే ఎంతటి అందం!దూరంగా- పచ్చిం బయళ్ళకూ, పంట చేలకూ ఆవలగా నీలి కొండలు!ఓ కొండకు ఆ చివర్న ఎవరో అడవికి నిప్పు పెట్టినట్టుంది కనీ కనిపించని పొగ మంటలు ప్రశాంతతకు భంగం కలిగించని రీతిలో పక్షుల కిలకిలా రావాలు! ఇటు ప్రక్కన చుట్టూరా నాటిన కొబ్బరి మొక్కల మధ్యన 'కోనేరు' వచ్చేపోయే ఆడంగులతో దృశ్యం 'సెక్సీ'గా ఉండడంతో భార్గవ చూపు అక్కడే నిలిచిపోయింది.

ఇంతలో– పెరట్లో బావి దగ్గర గిలక చప్పుడు భార్గవ దృష్టి అటు మళ్ళింది పార్వతి' పల్చటి చీరను మోకాళ్ళపైకి దోపుకొని తెల్లటి పిక్కలు బిగుతు జాకెట్టు నీళ్ళు చేదుతున్న ఆమె కదలికకు కదులుతున్న గుండెలు' భార్గవ గుండెల్లో గుబులు రాత్రి పార్వతి పంచిపెట్టిన అందమైన ఆనందపు స్మృతులు'

"ఏంటీ అంత సీరియస్‌గా రాసేసుకుంటున్నావు?"

"ఓ నువ్వా?"

"ష్ మెల్లగా"

"ఏయ్, పార్వతి రాలేదూ?"

"దొంగ మొహం. ఏం ఎరగనట్టే' ఆ పార్వతి వస్తే, యీ పార్వతి నీ దగ్గర కెందుకొస్తుంది? అతగాడికి నే నవసరం లేదు అదుంటే చాలు!"

"సర్సరే ఎవరి బాధలు వాళ్ళవి' మన బాధలు మనం "

"అబ్బా. . ఆశ!"

"ఆశేమరి ఆశపెడితే పద్నంలో తప్పేం వుందీ?"

"నే నాశ పెట్టానా? నువ్వే పోయిన మారలా రెచ్చగొట్టుండకపోతే, నేనూ వుండేదాన్ని . పతివ్రతలాగ!"

"ఆ! ఆ' . 'టైం వేస్టు చెయ్యకు వాడొచ్చేస్తాడు"

"టైమెంతా?"

"పదకొండు దాటింది"

"ఇంతేనా?! అతగాడొచ్చేసరికి రెండో మూడో అవుద్ది వొచ్చినా, అలసిపోయి పడుకుంటాడు. ఓ ముద్దా, ముచ్చటా?!"

"నే తీరుస్తున్నాగా' ఏయ్ ఇదిగో ఇలారా మరి!"

". . . ."

"రమ్మంటుంటే"

"అబ్బ మీసాలు గుచ్చుకుంటున్నాయి ఆ లైటు తీసెయ్ బాబూ నా కసలే సిగ్గు!"

"పాతబడిపోయినా సిగ్గుపోలేదన్నమాట!"

పిట్టగోడకు ఆ చివర్న కాకి అరుస్తోంది. ఆ అరుపుతో భార్గవ వాస్తవంలోకి వచ్చాడు. చిన్నగా దగ్గిన శబ్దం తలెత్తి చూసిన పార్వతి– కళ్ళలోకి గుచ్చుకున్న భార్గవ చూపులు' ముసి ముసిగా నవ్వుకుంటూ, నీళ్ళబిందె చంకన పెట్టుకొని, యింట్లోకి వెళ్ళిపోయింది పార్వతి'

"సుఖాలపుట్ట!" రెండ్రోజులుగా పొందుతున్న దొంగ అనుభవానికి, భార్గవ నవ్వుకుంటూ పారేసిన ఓ ఛీప్ కాంప్లిమెంటు.

పార్వతి, పార్వతి భార్య! భార్గవ, తన ప్రియమిత్రుడైన పార్వతీశాన్నే 'పార్వతీ' అంటూ ప్రియంగా పిలుచుకుంటాడు ఇంతకూ భార్గవ ఎవరయ్యా అంటే– తెలుగునాట పేరున్న ఓ రచయిత! ఈ వర్షపు దసరాపండుగ సందర్భంగా ఓ ప్రముఖ పత్రిక నిర్వహించబోతున్న కథల పోటీకి మాంచి కథొకటి రాసి, పేరూ– ప్రైజూ కొట్టెయ్యాలనేదే అతని ఆశయం తనుండేది పట్నం విశాఖపట్నం ఆ పట్నపు పొల్యూషన్లోకన్నా, పల్లెటూర్లో, ప్రశాంత వాతావరణంలో అయితే, చక్కటి కథ పుడుతుందనే ఉద్దేశంతో, యీ పార్వతీశంగారి పచ్చమేడలో చేరాడు

"నమస్కారవండీ రచయితగారూ!"

"ఎవరూ? ఓ నువ్వా రేణూ? రారా యిలా కూచో" భార్గవ మొహంలో వెలుగు.

"ఎవరనుకున్నారూ?" నవ్వుతూ కాఫీ గ్లాసందించింది

"ఎవరో ఎందుకనుకుంటానూ .. ఆఁ!"కొంటి చూపు

"రేణూ" కంఠం మత్తుగా వుంది మీ అన్నయ్యేడీ?"

"స్నానం అవుతోంది వస్తాడు ఇంతకూ ఏం కథ రాస్తున్నారూ? మా జాతి సమస్యలమీదేనా?" నిర్మలమైన నవ్వు

"రేణూ– నీక్కథలంటే యిష్టమా?"

"ఇష్టమా? పడిఛస్తానండీ!"

"ఈజిట్??" భార్గవ ఖాళీ గ్లాసును టేబుల్‌మీద పెడుతూ, లుంగీని కాస్త పైకెత్తి, మూతి తుడుచుకుని, తాపీగా సిగరెట్ వెలిగించాడు ఎండ తీక్షణత పెరిగి, వాతావరణం వేడెక్కుతోంది దిగువున పెద్దగా శబ్దం చేసుకుంటూ వెళ్తున్న పట్నం బస్సు

"మీరెక్కువగా స్త్రీల సమస్యలమీదే రాస్తుంటారేవండీ?"

"ఇపుడవెందుగ్గాని మరేదైనా మాట్లాడరాదూ?" ఆశగా చూశాడు.

ప్రక్కనే ఉన్న చింత చెట్టుమీద గుడ్లగూబ అరుస్తోంది కాని, బస్సు చేస్తున్న చప్పుడులో ఆ అరుపు వినిపించడంలేదు.

"నాకెన్నాళ్ళనుండో యీ విషయం మిమ్మల్ని అడగాలనుంది చెప్పండి ప్లీజ్"

"చూడు రేణూ! ఎందుకు రాస్తున్నారూ?అంటే– కారణాలెన్నని చెప్పను? ప్రస్తుత సమాజంలో స్త్రీలకున్న సమస్య లేంటో నీకు తెలియదా?అవన్నీ చూస్తుంటే ఏ జాలి గుండెలో స్పందన రాదు?? వరకట్నాలకూ, రేప్‌లకూ బలయ్యేదెవరో తెలీదా? మీ కాలేజీల్లోనే చూడు టీనేజ్డ్ గాల్స్ ఎంత మంది లౌ పేరిట యిల్లీగల్ కాంటాక్ట్స్‌కు వొప్పించబడి, ఘోరంగా నాశనం కాబడుతున్నారో'టీజింగ్... నేటి మగాడికి కట్టుకున్న పెళ్ళాంమీద అనుమానం' ఉద్యోగం చేసే ఆడదంటే చిన్న చూపు'ఇంకాస్త డైరెక్ట్‌గా చెప్పాలంటే"

"ఫర్లేదు చెప్పండి"

"ఎబ్బెట్టుగా వుంటుందనుకో .. భార్య పురిటికనో, ఆషాఢమనో, మరేదో జరిగి భర్తకు కాస్త దూరంగా వుండాల్సొచ్చిందనుకో వీడో రెండ్రోజులు శ్రీరామచంద్రుడ్లా ఖాళీగానే వుంటాడు ఆ తర్వాత ఏ లాడ్జింగ్‌కో లేకపోతే అర్థ మవుతోందనుకుంటాను "

"వెరీ యింట్రస్టింగ్" రేణూకు వినాలన్న ఆసక్తి. భార్గవ సిగిరెట్ ఆఖరి 'పఫ్' లాగేసి మూలకు విసిరేసాడు దిగువున . రోడ్డుమీద రెండు మూడు ఎడ్ల బండ్లు వెళ్తూ చేస్తున్న చప్పుడు.

చెప్పండి సార్"

'రేణూ యిలా మాట్లాడుకుంటూ పోతే, స్నానవదీ వుండదీ రోజుకు!"

"ఏవంత టైం కాలేదు. చెప్పండి ప్లీజ్ మళ్ళీ మనవిలా తీరిగ్గా డిస్కస్ చేసుకునే ఆపర్ట్యూనిటీ రాకపోవచ్చు" రేణూ బ్రతిమలాట.

నవ్వుతున్న భార్గవ చాతీ మరికాస్త పొంగింది.

మీ జి. కె. ఎంత?

1. 'మేఘాలయ' అసెంబ్లీకి ఒక వ్యక్తి 'టాస్ ఆఫ్ కాయిన్' (బొమ్మా-బొరుసా) పద్ధతిన ఎన్నికయ్యాడు. అతని పేరేమిటి?
2. 'పద్మభూషణ్' తిరస్కరించిన జర్నలిస్టు ఎవరు?
3. భారత రాష్ట్రపతి పదవి నలంకరించిన ఆంధ్రులెవరు?
4. 'ది ప్రైస్ ఆఫ్ పవర్' అనే పుస్తకం రచించిన దెవరు?
5. కామన్వెల్త్‌కు ప్రస్తుత ప్రధాన కార్యదర్శి పేరేమిటి?
6. మొట్టమొదటి "భారతీయ మహిళా సుప్రీంకోర్టు జడ్జి" ఎవరు?
7. "కామిలో జోస్ సెలా" ఎవరు?
8. కార్బెట్ 'నేషనల్ పార్క్' ఏ రాష్ట్రంలో వుంది?
9. భారతదేశంలో 'హిందీ' తరువాత అధిక సంఖ్యాకులు మాట్లాడే భాష ఏది?
10. డి. ఆర్. డి. ఒ. అంటే ఏమిటి?

- జైకిరణ్

(జవాబులు ఈ సంచికలోనే)

"ఏవుంది రేణూ! భర్త... మగాడు. తన అవసరాల్ని ఎలాగయినా తీర్చుకోగలడు. అదేబాధ అక్కడ తన భార్యక్కూడా వుండదా ఏం? మరి... ఆమె కూడా, అలా 'అవసరం' తీర్చుకోడానికి... అమ్మో! నరికి పోగులు పెట్టెయ్యడూ? వీడు మాత్రం- మగాళ్ళం. ఎన్నాళ్ళని మడికట్టుక్కూచోగలం- అంటూ ఫ్రెండ్స్‌తో దర్జాగా గొప్పలు పోతూ వుంటాడు. అదే విధంగా ఆవిడ కూడా బిహేవ్ చేసి.. చెప్పుకుంటే?! ఈ రకమైన తేడా నీతులు ఎవరు సృష్టించారంటావ్? మొదట్నుంచీ, ఆడదానికి 'సబ్ మిసివ్' మెంటాలిటీని బలవంతంగా రుద్దేసి, అణకువగా వుండటం నేర్పి, ఆటబొమ్మను చేసి ఆడుకుంటున్నాడీ మగాడు! రేణూ! ఇదో ఒషను చెప్పుకుంటూ పోతే కోట్ల సమస్యలు ఏ కారణంతో చూసినా ఆడదానికి సమస్యలె! అలాగని యీ సంఘాన్ని యీ తరంలోనే మార్చలేం. కాని, కొంతవరకైనా సంస్కరిద్దామనే కోరిక! పదేపదే చెప్తూ వుంటే ఫలితం వుంటుందనే ఆశ! సారీ రేణూ! ఆవేశంలో కాస్త ఎబ్బెట్టుగా మాట్లాడేసినట్టున్నాను" భార్గవ కళ్ళు, రేణు కళ్ళలోకి అవి ఆశిస్తున్న 'ఎఫెక్ట్స్' కోసం వెదుకుతున్నాయి.

"నోనో... నా ఆప్షనల్ సబ్జక్టు తెలుగు... స్పెషల్ తెలుగు సార్! నా కిలాంటివి వినడం అలవాటయి పోయింది! అయినా... మీరు మాట్లాడేవన్నీ చాలా తక్కువ!" గలగలా నవ్వుతోంది.

నయవంచన

ఆ నవ్వుకు భార్గవ మనసు ఉబ్బి తబ్బిబ్బయి పోతోంది.

"రేణూ!"

"నువు కాలేజీ హాస్టల్లోనే వుంటున్నావా?"

"రేణూ!"

"ఆఁ! వచ్చే... వదిన పిలుస్తోంది, ఇపుడే వచ్చేస్తాను" అనేసి రేణూ తుర్రుమంది.

"దొంగముండ... ఏదో మచ్చికవుతున్న చిలకను... దానిలాంటి ఆడది కాదా? పెళ్ళికాకపోతే మాత్రం కోరిక లుండవా ఏం?" భార్గవ మనసులో పార్వతి మీద చిరు కోపం.

"ఏం రా రచయితా! అయిందా?" పార్వతీశం పలకరింపు. "ఇక స్నానం- పానం వొద్దనుకున్నావా ఏం?"

"రాత్రంతా ఎక్కడ చచ్చావురా?"

"సారీనోయ్... పనుండి లేటయింది" భార్గవకు, తన 'ఆ' విషయం తెలియదనుకొని... కాకపోయినా... 'ఆమె' గురించి భార్గవకు తెలిస్తే, తనకే ఎసరు పెడతాడని, పార్వతీశం విషయాన్ని దాచాడు.

"అదన్నావ్... యిదన్నావ్... విమల విషయం తేల్చేస్తానన్నావ్... అంతా సొల్లు కబుర్లేనన్న మాట."

"ఆగరా బాబూ పైరవకు... విమల యిపుడే కబురంపింది. ఇక్కడైతే అందరికీ తెలిసి పోతుందనే భయవట. పది గంటల బస్సులో పట్నం వెళ్తుందట. రమ్మనింది."

"అయితే తప్పక వెళ్ళాలోయ్... మళ్ళీ ఛాన్స్ రాదేమో"

"సరే . నాదేఁవుంది? అలానే వెళ్దాం. ఇంతకూ నీ కథెంతవరకొచ్చింది?"

"అయిందని పించాను. మరోసారి చూడాల్రా.... కొత్త మలుపు కోసం ఆలోచించాలోచించి... పిచ్చెక్కుతోంది.'

"కథల పోటీ కంటున్నావ్ ఏదీ. ఎలా రాశావో చూస్తాను."

"అయితే, నువు చూస్తూ వుండు. నేనింతలో స్నానం అయిందని పించేస్తాను." రాసిన కాగితాలన్నీ వరుసక్రమంలో పెట్టి, భార్గవ దిగువ కెళ్ళి పోయాడు.

అర్ధ గంట దాటింది.

భార్గవ ఫ్రెష్‌గా తయారయి వొచ్చాడు.

"చదివావట్రా?"

"ఆఁ!"

"సరదాగా నీ అభిప్రాయం చెప్పరా మరి" భార్గవ సిగిరెట్ అంటించాడు.

"బాగానే రాశావు గాని... వొరే! ఇలాంటి మోరల్ స్టోరీస్ నువ్వెలా రాయగల్గుతున్నావో నా.కర్థమయి

త్వరలో మరో సస్పెన్సు సీరియల్

డా. కొత్త రవీంద్రబాబు

మోహినీ తాండవం!

ఆంధ్రసచిత్రవారపత్రికలో ప్రారంభం

చావట్లేదురా!"

"అంటే?"

"నువ్వు తిరిగే తిరుగుడికీ, యీ కథ వెనుక రచయిత ఔన్నత్యానికీ... ఎక్కడా పొంతన కుదిరి చావట్లేదురా??"

"ఓ... అదా నీ డౌటూ? వెర్రి పిచ్చోడా... అవి కథల్రా... కథల్లో రాసిన వన్నీ మనం ఆచరించుకుంటూ పోతే... దట్సాల్... ఇంకేం లేదు.... నేనే కాదు. నా లాంటి వాళ్ళు చాలామంది. వాళ్ళు రాసేవన్నీ ఆచరిస్తున్నా రనుకుంటున్నావా? నో... పాపులారిటీ... ప్రైజులూ... సన్మానాలూ... యిదే ముఖ్యం. అందుకే యిలా ఏదో ఓ కొత్త మలుపు తగిలించి, పాఠకుల్లో సంపతి వొచ్చేలా రాసి..."

"అవునా?! అన్నీ కల్పితాలేనన్నమాట!"

"అలాగని కాదు. ఏదో ఓ ఆలంబనంటూ వుండకపోదు— దానికే అటూ యిటూ— కూడికలూ, తీసివేతలూ చేసి, కాసిన్ని సెంటిమెంట్లు తగిలించి ప్రజల మీదికి విసిరెయ్యాలి" నవ్వుతున్నాడు.

"ఏమోరా... ఇలాంటి కథల్ని మన ఆడాళ్ళు చదివితే... ఖర్మకాలి, మన వ్యవహారాలూ బయటపడితే... మనకు రాం రాం చెప్పేసి..." పార్వతీశం అనుమానం.

"పార్వతీ! నెవ్వర్... ఎక్కడికీ పోరు... పోలేరు! నే రాసినట్టుగా, ఎంత మంది మొగుళ్ళు తమ పెళ్ళాల్ని చిన్న చూపు చూడ్డం లేదు? బాధలు పెట్టడం లేదు?" నువ్వూ ఆ లిస్టులోని వాడివే కదరా అన్నట్టుగా పార్వతీశం వైపు చూసి, "మరి ఎంతమంది ఆడాళ్ళు తమ మొగుళ్ళ నొదిలేసి, లేచి పోతున్నారు? ఎక్కడో ఒకటీ... అరా తప్పితే! కథలు చదివినంత మాత్రాన మొగుళ్ళలో పరివర్తన వచ్చేస్తే?! పెళ్లాలు— యిహ బాధలు పడలేక, తెగించి, ధైర్యంగా లేచిపోవడమో... వొదిలెయ్యడమో జరిగితే?... లాంటి సంశయాల్ని మనసులో కెప్పుడూ రానివ్వకురా పిచ్చోడా!"

"నిజమే అనుకో" పార్వతీశానికి కాసింత మనస్మిమితం.

"అనుకోవడం కాదు— నిజమేరా! మన సమాజపు ఆడది, యిపుడిపుడే మారదు. అలాంటి ధైర్యం చేయలేదు. తనక్కూడా మగాడి చెప్పుకింద పడుండి, భారత స్త్రీగా, యీ జీవితాన్ని తెల్లార్చు కోవాలను కుంటుంది. ఆ కాంప్లెక్స్ వాళ్ళలో జీర్ణించుకు పోయింది. ఈవెన్ స్వశక్తిమీద బ్రతగ్గలిగే ఆడది కూడా, యింత లోతుగా ఆలోచించదు. ఆలోచిస్తే పాపం అనుకొని, పరిస్థితులతో రాజీపడి పోతుంది. అఫ్కోర్స్... కథలు చదివినంత మాత్రాన... వాళ్ళు మారిపోతారనో, పారిపోతారనో అనుకోవడం... రెడిక్యులస్".

"అన్నయ్యా... టిఫెన్ రెడీ" దిగువ నుండి రేణూ పిలుస్తోంది.

"భార్గవా... కరక్టే అనుకో... అయినా నాకెందుకో...." ఏదో అనబోయి—

"సరేలే... తర్వాత మాట్లాడదాం... ఆకలేస్తోందిరా... ముందు టిఫెన్ కానిస్తే, ఓ పనయి పోతుంది... బస్సుకు టైం కూడా దగ్గర పడుతోంది" అన్నాడు పార్వతీశం.

అదే రోజు అర్ధరాత్రి....

చర్చిలో పన్నెండు గంటలు మోగాయి. పట్నపు అలజడి తగ్గింది. ఆటోలో ఇల్లు చేరుకున్న భార్గవ్‌కు ఇంటికి తాళం వేసుండడం ఆశ్చర్యం వేసింది. ఓ పక్క అనుమానం! ఆరువు తెచ్చుకున్న విమల, విరివిగా యిచ్చిన ఆనందమంతా చప్పున చల్లారి పోయింది. భార్గవ తలుపు దగ్గరగా చేరి విన్నాడు. లోపల నిశ్శబ్దం! దూరంగా పిఫ్‌యార్డ్ నుండి సైరను మోత. దానిని డామినేట్ చెయ్యాలనేమో... ఆ వీధి మొగలో కుక్క వ్యర్థ ప్రయత్నం చేస్తూనే వుంది. తలుపు సందుగుండా చూశాడు. బెడ్‌లాంప్ వెలుతురు కూడా లేదు."

"ఈ వేళపుడు.....?" భార్గవకు కోపం వొచ్చేసింది. ఆదరా బాదరాగా, మినీ సూట్ కేస్ వోపెన్ చేసి, కీ బంచ్ కోసం వెతికాడు. చేతికేం తగల్లేదు. బయట— చిన్నగా వర్షపు తుంపరలు... మెత్తగా చలిగాలి వీస్తూనే వుంది.

"ఒకవేళ..." ఆలోచన వచ్చిందే తడవుగా ప్రక్కింటి తలుపు తట్టాడు.

"ఎవరూ?" లోపల్నుండి కేక, లైటు వెలిగింది. భార్గవ నోరు విప్పేలోపలే తలుపులు తెరుచుకున్నాయి.

"హలో" పొడిగా అన్నాడు భార్గవ.

"ఈ వెధవ చూపులెపుడూ నా యింటిమీదే!" భార్గవకు కోపం.

'హలో సార్... మీరా?' నిద్ర మత్తులో రమేష్ మాటలు ముద్దగా వున్నాయి.

'మా మిసెస్...' భార్గవ మనసు.... కళ్ళను ఆసరా చేసుకొని లోపల వెదకటానికి ఆరాటపడుతోంది.

"ఆ... ఆ... పిఠాపురం వెళ్తున్నట్టు చెప్పారు. కీసిచ్చారు. తెస్తానుండండి"

"కీ సిచ్చిందా... కిస్సిచ్చిందా? హడలుగొట్టేసింది ముండ. నయమే... ఎవడితోనైనా... అనవసరంగా విమలను పార్వతికి వొక్కడికే వొదిలేసి... అయినా యీ ముండకేవొచ్చిందని..."

"ఇదిగోనండి" రమేష్ మాటలతో, భార్గవ మనసు మాట్లాడ్డం మానేసింది.

తన పర్సనల్ కీ బంచ్ చూడగానే భార్గవ గుండె గుభేల్ మంది. ఆత్రుత కప్పిపుచ్చుకుంటూ, రమేష్‌కి థాంక్స్ చెప్పి, ఇంటికి వచ్చి తలుపు తెరిచాడు.

లోపలకు అడుగు పెడుతున్న భార్గవ కాలికి ఏదో తగిలింది. చేత్తో తడుముకుంటూ వెళ్ళి గోడకున్న స్విచ్ ఆన్ చేశాడు. లైటు వెలుతుర్లో ఓ కవరు. తీసి చూశాడు. 'భార్గవకు' వ్రాసుంది.

"దాన్నాతే... ఏంటో నాకు చెప్పకుండా వెళ్ళాల్సినంత అవసరం?" స్వగతంగా అనుకుంటూ, కవరు చించి ఉత్తరం మడత విప్పాడు.

గాభరా పడకు. నేనే! నీ పరువు కోసం నీకూ ఓ పెళ్ళాం ఉందని నలుగురూ అనుకోడానికి, నువ్వు నిర్లక్ష్యంగా... ఘరో బలి పశువుగా... నన్ను వాడుకోడానికి ఎంచుకున్న ఆడదాన్ని! నీ రెండో పెళ్ళాన్ని! వెళ్ళిపోతున్నాను నీ నుండి దూరంగా... నా మొహం చూడ్డానికి ప్రయత్నించకు. ప్రయత్నిస్తే నీ పరువు తీసేస్తాను...

"డామిట్. ఈ ముండకేమయిందటా? ఇంత ధైర్యంగా? బ్లడీ బిచ్!"

భార్గవ కోపం నెత్తికెక్కింది.

చూడూ! నీ రచనల్లో ఆడదానికిచ్చే విలువ, నిజ జీవితంలో నిస్త్రీకి ఎందుకివ్వలేవు? నీ రచనలనిండా

బచ్చన్ ఎత్తుగడలు!

శతృఘన్‌సిన్హా తనపై విమర్శలు చేస్తున్నా బచ్చన్ వాటిని చాలా తేలికగా తీసుకుంటున్నాడు. మా యిద్దరి మధ్య మంచి స్నేహ సంబంధాలున్నాయని యిటీవల ఒక యింటర్వ్యూలో యిటీవల తెలియజేశాడట. నా గురించి మాట్లాడితే అతనికి పబ్లిసిటీ వస్తుందని శతృఘన్‌సిన్హాకి తెలుసునంటున్నాడు బచ్చన్. అతను రాజకీయవేత్త అవుతాడేమో నాకు తెలియదు అని అంటున్న బచ్చన్ తనపై వచ్చిన విమర్శలకు ప్రతిస్పందించక పోవటం ఏమిటో జనాలకి అంతుచిక్కటం లేదు. ఇదొక రాజకీయ ఎత్తుగడేమో!

నయవంచన

స్త్రీ సమస్యలే! కాని, ఇపుడు తెలుసుకున్నాను. స్త్రీలకు సమస్యలను సృష్టించేది. నువ్వూ, నీలాంటి నీచులేనని! ఈ తెలుసుకోవడమనేది. నీ యింటికి రాకముందు తెలుసుకొనుంటే... బ్రతుకు నిచ్చిన తల్లీ తండ్రినీ, తోబుట్టువులనూ... పాతికేళ్ళ జీవితంలోనే వొదిలేసి, నీలాంటి నీచుడితో నేను రెండో పెళ్ళికి సిద్ధపడేదాన్ని కాదు. పేద యింట్లో పుట్టిన నన్ను, ప్రేమతోనే పెళ్ళి చేసుకుంటున్నావనుకున్నాను. కాబోయేవాడు... పేరూ, సంస్కారం కలిగిన ఓ ప్రముఖ రచయిత అనుకున్నాను. కాని, నువు పశువుకన్నా నికృష్టుడవూ కాలనాగుకన్నా కర్కోటకుడవూ అనుకోలేదు...

"బాస్టర్డ్... తిన్న యింటికే వాసాలు లెఖ్ఖ పెడుతోంది."

–కట్నం తీసుకోడం లేదంటే పొంగిపోయిన అమ్మా నాన్నలకంటే నేనే ఎక్కువ పొంగిపోయాను. నిష్కల్మషంగా ప్రేమించాను. పచ్చగా పది కాలాలపాటు బ్రతకాలని నీమీదే ఆశల పందిళ్ళను అల్లుకొని వచ్చిన... నాకు నువ్వేం చేశావ్? ఎప్పుడైనా ప్రేమగా 'అనూ' అన్నావా? శారీరక సుఖం యిచ్చావా? ఆ సుఖమే ప్రధానం అనుకోను. కాని, వయసులో వున్న ఆడదానికి తీర్చాల్సిన ఏ ముచ్చట నువు నాకు తీర్చావు? నీ యిన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్‌తో మరే మగాడి వైపు చూసినా, మాట్లాడినా అనుమానించావు. ప్రతి క్షణం అవమానించావు. నీ రచనల్లో... స్త్రీలను అంత ఉన్నతంగా, ఉదాత్తంగా చిత్రిస్తావే... వాటన్నిటికీ విరుద్ధంగా... మానవత్వం లేని మనిషిలా...

భార్గవ కళ్ళు ఎఱ్ఱబడిపోతున్నాయి. బయట వర్షం చిక్కబడుతోంది.

–నువు వెళ్తూ హడావుడిలో మర్చిపోయిన నీ పర్సనల్ కీ బంచ్ నాకెంతో మేలు చేసింది.

"చూసేసిందన్నమాట" ఆతృతగా స్టోరూంకు వెళ్ళి లైటు వేశాడు. ట్రంక్ తెరిచే వుంది. చిందర వందరగా పడివున్న పర్సనల్ డైరీలు, ఏనాటినుండో రాసుకున్నవి. భార్గవ తప్ప మరో వ్యక్తి చూడనివి. అక్కడే, బొత్తలోని సీక్రెట్ లెటర్స్! రమేష్ నుండి కీ బంచ్ తీసుకుంటున్న భార్గవ గాభరా పడింది కూడా యీ ట్రంక్ గురించే! కాని, భార్య రాసిన లెటర్ చదవాలనే ఆతృతలో యివన్నీ మర్చిపోయాడు.

భార్గవ గుండె స్పీడు పెంచుతోంది. ఇంకా ఏం రాసిందోనని, లెటర్లోకి చూశాడు.

నువు ప్రతి రోజూ రాత్రుళ్ళు నన్ను కూడా దగ్గఱకు రానివ్వకుండా ఆ ట్రంక్ దగ్గఱ చేసేదేమిటో తెలుసుకోవాలనిపించింది. అందుకే సంస్కార విరుద్ధమే అయినా అర్థం కాని నీ మృగ మనస్తత్వాన్ని తెలుసుకున్నాను. నీ గతాన్ని తెలిపే డైరీలనూ, ఉత్తరాల్లో నువు సాగించే కామ కాండనూ క్షుణ్ణంగా చదివాను. నువు నా ఎదురుగా లేకపోవడం నీ అదృష్టం... నువ్వే వుండుంటే... నేనీసరికి జైల్లో వుండేదాన్ని!

నీ రచనలతో ఎదుటివార్ని సంస్కరించబోయేముందు నిన్ను నీవు సంస్కరించుకున్నావా? నీలో నేయిన్ని నీచభావాలూ అల్పబుద్ధులూ ఉంచుకొని ఎదుటివార్ని 'ఎదగండోయ్' అంటూ చాటుతున్న నిన్ను చూస్తే ఏమనుకోవాలి? నీ నిజ రూపం తెలిస్తే యీ సంఘం నిన్నేం చేస్తుందో ఊహించావా? నీలాంటి కసాయి వెధవ, ఒక ప్రముఖ రచయితగా చెలామణి అయిపోతున్నా, నీ అసలు రూపం బయట పడ్డపుడు, నీ తోటి రచయితలంతా నీ మొహాన్ని ఉమ్మేస్తారని ఎప్పుడైనా ఆలోచించావా?

నీ గతాన్నోమారు గుర్తు చేసుకో. జ్ఞాపకం రావట్లేదా? రాదు! ఎందు కొస్తుందీ? ఎంతమందినని గుర్తుంచుకోగలవు? రమ, వాణి, పద్మ, జయ, తులసి... ఆ పల్లెటూర్లోని పార్వతి... యిలా ఎంతమంది సంసారులతో సరసాలు సాగించావు? ఎంతమంది కన్నెలకు కన్నెరికం చేశావు?

ఎన్నో ఆశలతో కొత్త అనుభవాన్ని చవిచూద్దామని, తొలి రాత్రికి నిన్ను చేరిన కమలను ఏం చేశావ్? మనసు విరిచేశావు? కమల ఎవరా అని ఆశ్చర్యపోకు. ఈ సంఘపు దృష్టిలో నీ మొదటి పెళ్ళాం! కలకాలం కాపురం చెయ్యాలని నిన్ను చేరిన కమలను, కర్కశంగా కట్టుకున్న పెళ్ళాని కూడా కన్నెరికం చేయడానికి కట్నం అడుగుతావా?

...మగ వ్యభిచారిలా!! ఊహించని సంఘటనకు ఆమె ఎంత చిత్ర వధ అనుభవించుంటుందో... రాతి గుండె వాడివి నీకేం తెలుస్తుంది. ఉరి పోసుకున్న కమల శవాన్ని, గాస్‌స్టవ్ ఏక్సిడెంటంటూ కాల్చేసి, చేతులు దులిపేసుకున్నావు! కమల తండ్రి లక్షాధికారంటూ గొప్పలు పోతూ, నీ డైరీలో రాసుకున్నావే... ఒక్కగానొక్క కూతురి బ్రతుకునూ నువ్విలా తెల్లార్చేసావని... ఆ తండ్రి తెలుసుకునుంటే... నిన్నా కన్నపేగు కాల్చేసుండదా? మళ్ళీ నన్నూ, నాలాంటి కన్నెల్నీ కసాయిగా వాడుకునేందుకు నువు మిగిలుండేవాడివా?

నా బ్రతుకు నాశనం అయిందని నేననుకోను. నాకేం? అర్థం చేసుకునే అమ్మా నాన్నా వున్నారు. ఉద్యోగం సంపాయించుకునే పాటి చదువుంది. అందుకే... తెగిస్తున్నాను. ఒకవేళ నేను నాశనం కాబడినా... మరలా... మరో కమలో... కాసులమ్మో.... నీ విషపు కళ్ళలో పడి నాశనం కాకూడదనే... నీలాంటి నయవంచకుడ్ని, నరరూప రాక్షసుడ్ని... నాశనం చేయాలనే వెళ్తున్నాను–

చదువుతున్న భార్గవ వేళ్ళు సన్నగా వొణకడం మొదలైంది.

–నీ రాతల్ని బట్టి చూస్తే, కమల ఎంతటి అమాయకురాలో అర్థమయింది. కమల అబలగా ఆత్మహత్య చేసుకుంది. అలా కాకున్నా... సబలగా... ధైర్యంగా... కుక్క కాటుకు చెప్పు దెబ్బలా... నువు రాసే కథల్లోలాగ నీలాంటి వెధవ నొదిలేసి... కురూపి అయినా... అందమైన మనసూ... అర్థం చేసుకునే సంస్కారం వున్న... ఏ పేదవాడితోనైనా... నీ పరిభాషలో... లేచి పోయుంటే బాగుండేది! లేదా... హత్య... అవును... హత్య చేసుండాల్సింది, నిన్నూ... నీలా బురఖాల లోపలున్న వెధవలందర్నీనూ! అపుడే సంఘంలో... నీ కథల్లోలా... ఆడదంటే విలువా, గౌరవం.. పెరుగుతుంది! నీలాంటి వారికి భయం కూడా పుడుతుంది!

నీ డైరీలను చూసిన క్షణాన... నువు నా యెదురుగా వుండుంటే... అంతపనీ నేనే చేసుండేదాన్ని! ఆ తర్వాత కూడా నీ కోసం ఎంతో ఎదురు చూశాను. కాని, నువ్వింత వరకూ రాలేదు. ఏం? పార్వతిని వొదిలి రాబుద్ధి కాలేదా? ఛీ! నువు నీ మృగ మనస్తత్వంతో, నరకంగా మార్చేసిన యీ యింట్లో... ఎందుకో... ఇహ ఉండాలనిపించలేదు. బ్రతికున్న వాళ్ళనే పీక్కుతినే రాబందులాంటి నీ మొహాన్ని చూడాలంటేనే భయంగా వుంది. అసహ్యం వేస్తోంది. అందుకే వెళ్ళిపోతున్నాను. నువు గర్వంగా, జ్ఞాపకానికి రాసుకున్న నీ డైరీలలో ముఖ్యమైన వాటినీ. మరికొన్ని ఉత్తరాలనూ, నాతో తీసుకు వెళ్తున్నాను. నా దగ్గర ఉంచుకోడానిక్కాదు. కమల తండ్రి చేతుల్లో ఉంచడానికి!!"

అంతే! ఆ ఉత్తరంలో అనూరాధ మరేం రాయలేదు.

●

'భూమి దినోత్సవం':

అమెరికాలో- 20ఏళ్ళ క్రితం20 మిలియన్ల ప్రజలు తొలిసారిగా'భూమిదినోత్సవాన్ని, (ఎర్త్‌డే)ని జరిపారు. పరిసర వాతావరణ పరిరక్షణోద్యమానికి ఈ 'అవని దినోత్సవం' అద్భుతమైన ఊపు నిచ్చింది. కాగా, ఈ 'ఎర్త్‌డే' 20వ వార్షికోత్సవాన్ని రానున్న ఏప్రిల్ 22న ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఉత్తేజంతో జరుపుకోవడానికి 120 దేశాలలో 100 మిలియన్ల ప్రజలు ఇప్పుడు సన్నాహాలు చేస్తున్నారు. ఈ 1990వ సంవత్సరపు భూమి దినోత్సవ కార్యక్రమాలను 'ఎర్త్‌డే' ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అయిన క్రిస్టినా డెస్సెర్ అనే మహిళ అమెరికానుంచి సమన్వయీకరిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు పరిసర వాతావరణ విషయాలలో చక్కని మార్పులను ఆశిస్తున్నారని చాటి చెప్పడం ఈ ఉత్సవాల ముఖ్య లక్ష్యమని ఆమె ఇటీవల తెలియ జేశారు.